రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 68. తల్లీ ! శ్రీ లక్ష్మీ !

ప॥ తల్లీ ! శ్రీ లక్ష్మీ !

దయ చూడవే - కాపాడవే

చల్లని మహాలక్ష్మీ !! ॥తల్లీ॥

చ॥1 పాలకడలిలో పుట్టినావట

శ్రీహరినే చేపట్టినావట

ఏమీ ఎరుగని మా తరమా - నీ

మహిమను పొగడ - కలుముల రాశీ !! ॥తల్లీ॥

చ॥2 నీ చూపులతో పండును చేలు

నీ నవ్వులతో కురియు వరాలు

నీ వున్నావని నమ్మితి మమ్మా

మరువకు తల్లీ ! మేమున్నామని !! ॥తల్లీ॥

చ॥3 నిరుపేదలు నీ బిడ్డలు కారా ?

కష్టజీవులను కనికరించవా ?

లేవు కదా నీ కరుణకు హద్దులు

దిగిరావమ్మా ! మేడలు మిద్దెలు !! ॥తల్లీ॥